


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 7 సెప్టెంబర్ 2025 పేజీలు 10

## వెళ్లి రావయ్యా ...

# మళ్లీ రావయ్యా...



హైదరాబాద్, మేజర్‌న్యూస్÷ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ముగిసింది. ఎన్‌టిఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనం చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు జయజయధ్వానాలతో మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం 7 గంటలకు బడా గణేశుని శోభాయాత్ర ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి, ఫ్లై వోవర్ మీదుగా గణేశుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ శోభాయాత్ర మార్గంతో పాటు, ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టిజిఐసిసిసి భవనాన్ని సందర్శించిన

# ట్రైనీ ఐపిఎస్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శివరాంపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో ఐ.పి.ఎస్.లుగా శిక్షణ పొందుతున్న 170 మంది ట్రైనీ ఐ.పి.ఎస్. అధికారులు శనివారం బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని టిజిఐసిసిసి భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ వారితో ట్రైనీ ఐ.పి.ఎస్. అధికారులు ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా సి.వి. ఆనంద్ వారినుద్దేశించి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని వారికి వివరించారు. గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం తనకు 13వ సారిఅని,నగర పోలీస్ కమీషనర్గా నాలుగోసారి అని ఆయన తెలిపారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన,విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని,అందుకే పండుగల నిర్వహణ చాలా కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బేసిక్ కోర్స్ డిప్యూటీ డైరెక్టర్ రామ్‌నివాస్ సేపట్,అసిస్టెంట్ డైరెక్టర్ క ల్మేశ్వర్ సింగేన్వార్, ఐ.టి.సెల్ డి.సి.పి. పుష్పా తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వాగతం

### నృత్యం చేసిన చిన్నారులకు అభినందనలు





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతూ నిమజ్జనం ఉత్సవంలో చిన్నారులు ఇలా క్లాసికల్ నృత్యం చేయడం ఎంతో అభినందనీయమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విద్యార్థులను అభినంధించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో బీజేపి పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్యగారి శివరాజ్ రహ్మత్‌నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత వేధికను కిషన్ రెడ్డి ప్రారంభించి నిమజ్జనముకు తరలివస్తున్న విఘ్నేశ్వరులకు స్వాగతం పలికారు. అనంతరం చౌరస్తాలో శ్రీ సరస్వతీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు చేసిన క్లాసికల్ నృత్యాలను తిలకించి వారిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో కమలం పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్య ప్రధాన కార్యాలయంలో

# ఘనంగా గణేశ్ నిమజ్జన వేడుకలు



హైదరాబాద్ :శనివారం ఉదయం గణపతికి ప్రత్యేక పూజల అనంతరం సూర్య ప్రధాన కార్యాలయం నుండి అంగరంగ వైభవంగా చందానగర్‌నాయక్ తండా,పర్వత్‌నగర్, మూసాపేట బ్రిడ్జి మీదుగా ఐడిఎల్ చెరువు వద్దకు చేరుకుని క్రేన్ నంబర్ 5 ద్వారా నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్య పత్రిక డైరెక్టర్ కాళ్ల రామచందర్‌రావు, హెచ్‌ఆర్ మేనేజర్ నాగభూషణం, ఆర్‌ఎం శ్రీనివాస్, డెస్క్ కోఆర్డినేటర్ ఆర్. వెంకట్‌రావు, వెబ్ డిపార్ట్‌మెంట్ అహ్మద్, వసీమ్, వినోద్, శ్రీనివాస్, గణేశ్, యాది, ముఖేశ్, సిటీ రిపోర్టర్లు, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. సూర్య కార్యాలయంలోని గణపతి మండపంలో జరిగిన లడ్డూ వేలంలో పర్వత్‌నగర్‌కు చెందిన ఎన్. విష్ణు, ఎన్. వినోద దంపతులు లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు.



# దేశప్రజలకు దీపావళి కానుకగా జీఎస్టీ సంస్కరణలు

● కైతాపురం జితేందర్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న జీఎస్టీ సంస్కరణలకు కృతజ్ఞతగా హఫీజ్ పేట్ డివిజన్, మదీనా గూడ విలేజ్ చౌరస్తాలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, ఆహార పదార్ధాలు , వ్యవసాయ ఉత్పత్తుల పైన పన్ను 18%, 12% నుంచి, 5%, జీవిత , ఆరోగ్య బీమా ప్రీమియంపై 0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్.ప్రపంచ దేశాల్లో నిత్యావసర వస్తువులు గగనాన్ని అంటుతున్న.. పన్ను భారం తో తమ ప్రజల వెన్ను విరుస్తున్న.. భారతదేశ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో జిఎస్టీని తగ్గించినందుకు అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ కి , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి , హఫీజ్ పేట్ డివిజన్ ప్రజలు మరియు బిజెపి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్ , బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు , బీజేపీ నాయకులు సురేష్ , పాలెం శ్రీనివాస్ , నరసింహ యాదవ్ , కుమార్ యాదవ్ , మహిళా నాయకురాలు పావని ,బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి , రామ్ రెడ్డి , మహేష్ గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌లో గణనాథులను దర్శించుకున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక న పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గణేష్ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు సాధించాలని కోరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు, పిల్లలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,గణేష్



మండపాల నిర్వహకులు,గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి సమక్షంలో నీరో మౌంటెన్ మినరల్ వాటర్ బాటిలను ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో టీం ఐక్యత సభ్యులు క్రాంతి వారి మిత్రబృందం ఆధ్వర్యంలో శ్రద్ధాభక్తులతో పూజలు నిర్వహించారు. అనంతరం బారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో యువకుడు సూర్య నూతనంగా ప్రారంభించిన నీరో మౌంటెన్ మినరల్ వాటర్ బాటిలను విఘ్నేశ్వరుడి సమక్షంలో గాంధీ ఆవిష్కరించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేతులు కలిపి పనిచేయాలి సూచించారు. సేవా కార్యక్రమాలు ప్రజల్లో సౌభ్రాతృత్వాన్ని పెంచుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఉప్పల ఏకాంత్ గౌడ్, నాయినేనీ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## చాపర్‌ద్వారా నగరంలో వినాయక నిమజ్జనాన్ని ఏరియల్ సర్వే నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చాపర్‌ద్వారా నగరంలో జరుగుతున్న వినాయక నిమజ్జనం శోభ యాత్రను హుస్సేన్‌సాగర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో శనివారం రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,కమిషనర్ ఆర్‌వి కర్ణన్, రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్,నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలుకల్సి చాపర్‌ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి,సామూహిక గణేష్ విగ్రహాల నిమజ్జనం శోభయాత్రను పర్యవేక్షించారు.



## మధురానగర్ లడ్డూ ధర రూ.2 లక్షల 20 వేలు



వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ నవయువ నాగ గణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో శనివారం రాత్రి జరిగిన గణపతి లడ్డూ వేలం పాటలో 2 లక్షల 20 వేల రూపాయలకు లడ్డూను స్థానిక హాస్టల్ నిర్వాహకురాలు విజయారెడ్డి కూతురు ప్రియారెడ్డి దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రాము, కుమార్, వంశీ, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. లడ్డూ విజేతను ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించి లడ్డూ ప్రసాదం అందజేశారు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

## ఉస్మాన్‌గంజ్‌లో బాస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం-తాగునీటి పంపిణీ.....



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్ ) ఆధ్వర్యంలో సామూహిక వినాయక నిమజ్జనంను పురస్కరించుకుని శనివారం ఉస్మాన్‌గంజ్‌వద్ద అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్,ప్రధాన కార్యదర్శి భద్రేశ్వర్,కోశాధికారి సి.ఏ. అనిల్ నాయర్, విజయ్‌భాస్కర్,కె. రాజుల నేతృత్వంలో భక్తులకు అల్పాహారం, అన్నదానం,తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో శనివారం సాయంత్రం హంపి థియే టర్ లో కళాకారులు ప్రద ర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంత గానో అలరిం చాయి. మోహన మురళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు తిరునగరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంత గానో అలరించింది. గణేశ స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మ మొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడ గమన అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమా శంకర్ , ప్రీతి ఆనందరావు కళాకారులను అభినందించారు.

## వెంగళరావునగర్ గణపతి లడ్డూ ధర రూ.1 లక్షా 36 వేలు లడ్డూను దక్కించుకున్న నాగార్జునరెడ్డి



వెంగళరావునగర్ అయ్యప్ప గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో శనివారం రాత్రి జరిగిన గణపతి లడ్డూ వేలం పాటలో 1 లక్షా 36 వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు తదితరులు. **వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

## మిలాద్ ఉన్ నబీ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిలాద్ -ఉన్ -నబీ పండుగను పురస్కరించుకుని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రాతోకల్సి పండుగ జల్సాను పాతబస్తీలో సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లీం మత పెద్దలు యాకుత్‌పురాలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జల్సాలో ఆయన పాల్గొని,మత పెద్దలకు మిలాద్ ఉన్ నబీ పండుగ శుభకాంక్షలు తెలిపారు.

## గ్రామ పాలక అధికారిగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ అధికారినుంచి నియమాక పత్రాన్ని అందుకున్న యు. కృష్ణంరాజు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ పాలక అధికారిగా (జిపివో) ఎన్నికైన పూర్వ వి.ఆర్.ఓ. యు. కృష్ణంరాజును హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం అధికారి మహ్మద్ జహురుద్దీన్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిపిఒ కృష్ణంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తమను రెవెన్యూ శాఖలోకి తీసుకున్నందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి,వి.ఆర్.ఓ.జే.ఏ.సి. నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## నిమజ్జనానాకి తరలిన గణనాధులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా చంద్రబాబు నాయుడు నగర్ కాలనీలో నిర్వాహకులు కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ విగ్రహం నిమజ్జనానికి తరలించా రు. కాలనీ నుండి మౌలాలి రైల్వే క్వార్టర్స్, ఎస్ పీ నగర్, పాత మల్కాజిగిరి, మల్కాజి గిరి చౌరస్తా మీదుగా సఫిల్ గూడ ట్యాంక్ బండ్ వరకు ఊరేగింపు నిర్వహించి అనంత రం చెరువులో నిమజ్జనం చేశారు.

## సఫిలగూడ చెరువులో గణనాధుడి నిమజ్జనం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో మారుతీ నగర్ లో తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడి విగ్రహాన్ని శనివారం సఫిల్ గూ డ ట్యాంక్ బండ్ లో నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ శ్రవణ్, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## మౌలాలిలో గణనాధుడిని దర్శించిన రాంచందర్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని పిబి కాలనీలో గణనాధుడిని శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారప్ప రాజు రామచంద్ర రావు, డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంప తులు దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ మెంబర్ రామ చంద్ర రావు, బీరప్ప, బ్రహ్మచారి, బీజేపీసీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు

## మాధవ నగర్ కాలనీలో 1లక్ష 75 వేలు పలికిన గణపతి లడ్డు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. బూచిరెడ్డి అనిత, అనంత ప్రకాష్ రెడ్డి దంపతులు వేలంలో లడ్డూని 1 లక్ష75 వేల రూపాయలకి కైవసం చేసుకున్నారు. వారికి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు గోపాల్ ముదిరాజ్, మణిపాల్ రెడ్డి, ఎం వెంకట్ రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు రెడ్డి, జి పురుషోత్తం రెడ్డి, రాజిరెడ్డి, కొండల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎస్ విజయసేనారెడ్డి, జి జ్యోతి, బి అనిత, శ్రావణి, విజయ, వి రజిత, ఎస్ రమ , పుష్పమ్మ , ఎం రజిత రెడ్డి , మంజుల బి అమల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం ప్రజాభవన్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ ని శ్రీశైలం గౌడ్ శాలువ కప్పి పుష్పగుచ్చంతో అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విజయదుందుభి మోగించబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గురువు దైవంతో సమానం : చలసాని భారతి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపే ప్రతి గురువు దైవంతో సమానమని ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి అన్నారు. శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం ఉపాధ్యాయుల కిడ్స్ ఆర్ కిడ్స్ స్కూల్, కాజల్ టౌన్ స్కూల్ ప్రిన్సిపాల్ సరితను ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాత, భవిష్యత్తు అభివృద్ధికి బాధ్యత వహించేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి పాల్గొన్నారు.

## వేలం పాటలో గణపతి లడ్డును దక్కించుకున్న అనిల్ కుమార్ చారి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అందరి దృష్టిని ఆకర్షించేది గణేశుడి లడ్డూ వేలంపాట. లంబోదరుడి చేతిలో ఉండే లడ్డును వేలం పాటతో దక్కించుకుంటే.. వారింట సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే గణేశు డి లడ్డూ వేలం పాట కోసం సర్వత్రా ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. వాడ వాడల ప్రతి ఏటా లడ్డూ ధరలు పెరగడమే తప్ప తగ్గడం లేదు. ఈ ఏటా ఎటు చూసిన గణపతి లడ్డు రికార్డు స్థాయిలో లక్షలు పలుకుతోంది. కాగా శనివారం శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డూ వేలం పాటలో శ్రీ వెంకటేశ్వర (అనిల్) కిరాణా జనరల్ స్టోర్స్ అధినేత అనిల్ కుమార్ చారి 1,52,116 రూపాయలకు దక్కించుకున్నారు. అనిల్ కుమార్ చారి మాట్లాడుతూ గణపతి లడ్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆ గణేష్ ని ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని ఆకాంక్షించారు.

## నేడు పెన్షన్ దారుల సన్నాహక సదస్సు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు నేడు నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగలు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని, పెద్ద ఎత్తున పెన్షన్ దారులు తరలిరావాలని కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. రెండువేల పెన్షన్ కు గాను 4000 అలాగే వికలాంగులకు 6000 పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ జిల్లా ఇంచార్జ్ కేశపాగ రామచందర్, జిల్లా కో ఇన్చార్జ్ ముని రాతి అరుణ్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, ఇస్రం రమేష్ మాదిగ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోండి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక విగ్రహాల నిమజ్జ నోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి సూచించా రు. శనివారం ఆమె వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ కాకతీయ నగర్, వినోభానగ ర్ తదితర కాలనీలలో గణేష్ మండపాలను దర్శిం చుకుని స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొని, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయా మండపాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక పూజకు హాజరైన కార్పొరేటర్ ను, ఉత్సవ కమిటీ నిర్వాహకు లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు బీజేపీ నాయ కులు ఓం ప్రకాష్, గోపాల్ యాదవ్ తిరుమల, జ్యోతిర్మయి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక భక్త బృందం గణనాథుని ఊరేగింపులో పాల్గొన్న కూకట్‌పల్లి నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లిలోని వినాయక భక్తబృందం ఆధ్వర్యంలో కూకట్ పల్లి బిజెపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అతిపెద్ద వినాయకుని నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి కి చెందిన పలువురు నాయకులు నిమజ్జనం ఉపయోగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్ రావు, పాపారావు, గునిగంటి వాసుదేవరావు, ఎర్రబెల్లి వాసుదేవరావు, జగత్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లో 1,35,000 లడ్డు



కొంపల్లి మేజర్ న్యూస్ : శ్రీ వరసిద్ది వినాయక అసోసియేషన్ జన్నురామ్ ఇందిరమ్మ కాలనీ బౌరంపేట 91, 126 బ్లాకుల మధ్యలో ఉన్న వినాయక మండపం. జన్నురామ్ ఇందిరమ్మ కాలనీ బౌరంపేట్ లో 21 కేజీల భారీ లడ్డును ఏర్పాటు చేశారు. లడ్డు వేలం పాటలో రూ.1,35000 పాట జరగడం కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి గణపతి నవరాత్రులు జరుపుకోవడం జరుగుతుందని, ఈ ఐదవ సంవత్సర వినాయక చవితి కార్యక్రమంలో వీరవల్లి దుర్గారావు గౌడ్ వినాయక మండపాన్ని తను సొంత ఖర్చులతో నిర్మించడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. 21 కేజీల భారి లడ్డును వీరవల్లి దుర్గారావు గౌడ్, నల్లన్నగారి తిరుపతిరెడ్డిలు రూ. 1,35,000 లకు లడును సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ది వినాయక అసోసియేషన్ కమిటీ సభ్యులు కలశం, పంచ, కండువా, లడ్డూలను వేలం పాటలో తీసుకున్న వారికి, అన్నదానానికి సహకరించిన వారికి, విగ్రహ దాతకు, 21 కేజీల లడ్డు ధాతకు, చందాదారులకు కార్యనిర్వాహకులకు కాలనీవాసులకు శ్రీ వరసిద్ది వినాయక అసోసియేషన్ వ్యవస్థాపకులు కంజర్ల రాజు, కంజర్ల కృతిక్ రావులు ప్రతి వాక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినాయకుని శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన వినాయక శోభాయాత్రకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరాలను సిద్ధించ చేసే వరసిద్ది వినాయక నవరాత్రి వేడుకలు ఉత్సాహానికి, ఉజ్వల సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను గెలుచుకున్న కాలే గణేష్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్య, విజయం, సంపద ప్రసాదించే ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని 3వ డివిజన్ లో శిల్పా ప్యారడైజ్ పార్క్ నందు వినాయక నవరాత్రి వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ విద్య, విజయం, సంపద ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరట్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు సంబశివా రెడ్డి, స్వామి, ముత్యాలు, దివాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, మేకల మధుసూదన్, సంక్షేమ సంఘం నాయకులు ఏవీ.రెడ్డి, యాదగిరి గౌడ్, ప్రదీప్ రెడ్డి, నాగార్జున రెడ్డి, లలితా రెడ్డి, శ్రీకృష్ణ, అంజలి, శివా రెడ్డి, మహేష్ రెడ్డి, రుక్మానంద రెడ్డి, సతీష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ డే సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ గురుదేవోభవ కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గొప్ప నాయకులను తీర్చిదిద్దడంలో,సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల అపారమైన సేవలను గుర్తిస్తూ, టీచర్స్ డే సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఘనమైన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది.గురుదేవో భవ" వేడుకల భాగంగా, హాస్పిటల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 80 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, శిక్షణ సంస్థలకు చెందిన దాదాపు 120 మంది ఉపాధ్యాయులు సత్కరించబడ్డారు. ఈ సందర్భంగా, ఉపాధ్యాయులు దేశ నిర్మాణంలో పోషిస్తున్న కీలక పాత్రను హాస్పిటల్ మేనేజ్‌మెంట్ గుర్తుచేసింది. వారి నిస్వార్థ సేవలకు గుర్తింపుగా, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఉపాధ్యాయులు వారి కుటుంబాల కోసం ప్రత్యేక ప్రివిలేజ్ హెల్త్ కేర్ ప్యాకేజ్ ను ప్రకటించింది.ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సీఈఓ డా. హరి రెడ్డి మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు సమాజానికి అపారమైన సేవలు అందిస్తున్నారు. కానీ వారు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ కార్యక్రమం ద్వారా వారికి గౌరవం తెలిపడమే కాకుండా,ఆరోగ్యంపై అవగాహన పెంపొందించ డానికే మేము ఏర్పాటు చేశామని" అన్నారు.ప్రస్తుత కాలంలో లైఫ్‌స్టైల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి అని డా. హరి రెడ్డి పిలుపునిచ్చారు. వైద్యులు ఉపాధ్యాయులు కనీసం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హెల్త్ చెక్-అప్ చేయించుకోవాలని,అలాగే తమ విద్యార్థులు, సమాజంలో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, శ్రీచైతన్య స్కూల్, సిస్టర్ నివేదిత స్కూల్, సంస్కార్ స్కూల్, హార్వర్డ్ పబ్లిక్ స్కూల్, మెరిడియన్ స్కూల్ తదితర సంస్థల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే డా. భాస్కర్ రెడ్డి, డా. సుశ్మ రాణి సంగం, డా.రంగనాథం పైడి, డా. ఉషారాణి, డా. సాయి రవి శంకర్ సభలో ప్రసంగించారు.

## రసాయన శాస్త్రంలో ఒగ్గు సుజనకి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఒగ్గు సుజన డాక్టరేట్ కు అర్హత సాధించారు. క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా కొత్త ట్రైజైన్ ఉత్పన్నాలు: రూపొందించడం, సంశ్లేషణ, జీవ-మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాలెంపాటి శ్రీమన్నారాయణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యం కోసం నూతన హెటిరోసైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేయడం, మూల్యాంకనం చేయడంపై డాక్టర్ సుజన అధ్యయనం దృష్టి పెట్టినట్టు తెలిపారు. క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా అద్భుతమైన కార్యాచరణతో అనేక మంది ఆశాజనక అంశాలను గుర్తించి, తదుపరి తరం ఔషధ అభివృద్ధికి బాటలు వేసినట్టు వివరించారు. డాక్టర్ సుజన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే అత్యాధునిక శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలకు ఈ విజయం గీతం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : నోరి సత్యమూర్తి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు నోరి సత్య మూర్తి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వెంకటేశ్వరనగర్ కాలనీలోని వినాయక మండపం వద్ద ఆయన గురువు లకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు నోరి సత్యమూర్తి మాట్లా డుతూ, విద్య నేర్పించి మన జీవితానికి మంచి మార్గదర్శకులుగా మారిన ఉపాధ్యా యులను సన్మానించుకోవటం మన అందరి బాధ్యత అన్నారు. సన్మాన గ్రహీతలైన శ్రీని వాసరావు, కృష్ణకుమారిలు సంగీతంలో పలు వురు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని చెప్పా రు. అదే విధంగా విద్యారంగంలో తన అమూల్యమైన సేవలందించిన సోమయ్యను సన్మానించుకోవటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్, బ్రహ్మయ్య, రాము, రోజారమణి, కృష్ణ వేణి, ప్రతాప్ సింగ్, హరికిషన్, స్థానికు లు నర్సింగ్ రావు, సునీత, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## 68 వేలు పలికిన శ్రీరామ్ సేన గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో శ్రీరామ్ సేన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మనోహర్ కార్తీక్ ముదిరాజ్ గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయకుని మండపం లో పూజా కార్యక్రమం జరిపించారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాట లో సాయి కృష్ణ 68 వేలకు పెద్ద లడ్డుని కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమల గోపాల్ ముదిరాజ్ 27 వేలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో బి ఏ ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసరావు, సాంబమూర్తి, యాదవ రెడ్డి, రంజిత్ గుప్తా ,శ్యామ్, దీపక్ ముదిరాజ్ ,హరీష్, ముఖేష్ ,భావేష్ కుమార్ , బి అనిత రెడ్డి, రాణి ,శృతి ,అమ్మ ,సిరిసినగండ్ల యాదమ్మ ,పద్మమ్మ ,కిష్టమ్మ, సరిత, అనూష ,సుస్మిత ,మమత ,నిర్మల ,వాణి ముదిరాజ్, ఈషా ముదిరాజ్ ,అక్షయ ముదిరాజ్, అమలా ముదిరాజ్ తదితరు లు పాల్గొన్నారు.

# 1,27,001/ రూపాయలు పలికిన సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్

## ఫేస్ –1 గణనాధుడి మొదటి లడ్డూ – 90 వేలు పలికిన రెండో లడ్డూ

### స్వామి వారి లడ్డూ ప్రసాదాలను దక్కించుకున్న వారిని సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసిన అధ్యక్షుడు చీమర్ల కృష్ణారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ –1 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి, యూత్ అసోసియేషన్ కమిటి వారు సంయుక్తంగా నిర్వహించిన శ్రీ గణేష్ ఆహా దుర్గామాత మండపంలో ప్రతిష్టాపన చేసిన నవరాత్రులు పూజల అనంతరం తొమ్మిదవ రోజు గణనాధుడికి విశేష పూజలు నిర్వహించిన లడ్డూ ప్రసాదం శుక్రవారం సాయంత్రం శ్రీ గణేశ ఆహా దుర్గామాత మండపంలో కాలనీ వాసులు భక్త బృందం సమక్షంలో వేలం పాట జరిపారు. వేలం పాటలో వరుసగా నాలుగవ సారి మొదటి లడ్డూను 1,27,001/ రూపాయలకు శోభా ప్రభాకర్‌రెడ్డి దంపతులు, రెండో లడ్డూను 90 వేల రూపాయలకు ఆర్. వెంకట్రామ్‌రెడ్డి దక్కించుకోగా, గణనాధుని విగ్రహ పంచెను 12 వేల రూపాయలకు మంజులూరి సురేష్‌కుమార్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీమర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలనీలో శ్రీ గణేశ ఆహా దుర్గామాత మండపం ఏర్పరిచి రోండో సారి శ్రీగణనాధుని విగ్రహ ప్రతిష్టాపన చేసుకొని అత్యంత భక్తి శ్రద్దలతో నవరాత్రులు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న వారికి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

### పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురుదేవోభవ కార్యక్రమం రవీంద్రభారతి లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోలేటి దామోదర్ గుప్తా, ప్రముఖ సాంప్రదాయ నాట్యాచార్యులు డా. పసుమర్తి శేషుబాబు, విద్యావేత్త డాక్టర్ మమత సింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్ గుప్తా మాట్లాడుతూ.. గురువు లేని విద్య గుడ్డి విద్య అని, ప్రతి మనిషి జీవితంలో గురువు ఉంటాడని వారిని స్మరించుకోవడం సనాతన ధర్మంలో భాగమేనని తెలిపారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు సాంప్రదాయ కళలను పరిరక్షిస్తున్నారని కొనియాడారు. నాట్యాచార్యులు పసుమర్తి శేషుబాబు మాట్లాడుతూ.. మనిషి జీవితంలో అంధకారాన్ని తొలగించిన వాడే గురువని తెలిపారు. సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలని, వాటిని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ లయన్ రమణారావు, లలితారావు సభను సమన్వయం చేశారు. అనంతరం నాట్య గురువులు రమాదేవి, శ్రీనివాసరావు, బి రాంబాబు, గీత శ్రీ, రుక్మిణి పద్మావతి, సౌమ్య, వాణి, అశ్విని ఘనంగా సన్మానించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగు

### - గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2025 - 8వ ఎడిషన్ టి-షర్ట్ , మెడల్‌ను నటి ఐశ్వర్యా రాజేశ్, నటుడు అలీ ఆవిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్ : నటి ఐశ్వర్యా రాజేశ్, నటుడు అలీ, గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్%–%2025 8వ ఎడిషన్ టి–షర్ట్ మరియు మెడల్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్‌లోని హోటల్ దస్పల్లాలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి (స్థాపకుడు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్), నరేంద్రనాథ్ (మ్యానేజింగ్ డైరెక్టర్, క్వాంబియంట్ డెవలపర్స్), ప్రశాంతి (ఎవర్‌నార్త్), రమేష్ కాజా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ ఏడాది థీమ్ "రన్ ఫర్ గ్రేస్ అండ్ స్క్రీన్ ఫర్ లైఫ్". అక్టోబర్ 12, 2025న హైబ్రిడ్ మోడ్‌లోఫిజికల్ %ఉ% వర్చువల్‌లో పరుగు జరగనుంది. కార్యక్రమంలో ఐశ్వర్యా రాజేశ్ మాట్లాడుతూ క్యాన్సర్ పెద్ద విషయం కాదు, ప్రతిరోజూ నెగిటివిటీతో నిండిన ప్రపంచంలో బ్రతకడం కష్టమైన పని. నన్ను ఎవరు ఎలా జడ్జ్ చేసినా నాకు పెద్దగా పట్టదు, ఎందుకంటే నేను ఎవరో నాకు తెలుసు. నా నిజమైన హీరో డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి. అక్టోబర్ 12న నేను ఫ్రీగా ఉంటే పరుగు కార్యక్రమానికి మాత్రమే కాకుండా 10కె కేటగిరీలో పాల్గొంటాను," అని ఆమె ప్రకటించారు. ఆమె మహిళలకు "మీరూ మీను ప్రేమించుకోండి, ఆరోగ్యాన్ని కాపాడుకోండి, క్రమం తప్పకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోండి" అని పిలుపునిచ్చారు.

అలీ మాట్లాడుతూ తల్లిదండ్రులు మనకు జన్మనిస్తారు, కానీ డాక్టర్లు మనకు జీవితం ఇస్తారు. క్యాన్సర్ గురించి పాజిటివ్ మెసేజ్‌ను ఇచ్చే పరుగు చాలా గొప్పది. నా పుట్టినరోజు అక్టోబర్ 10. 8వ ఎడిషన్ అక్టోబర్ 12న జరగబోతుంది. ఆ సమయంలో నా పుట్టిన ఊరు రాజమండ్రిలో కూడా ఒక పరుగు జరగాలని కోరుకుంటున్నాను. దానికి కావలసిన సహాయం నేను చేస్తాను. ఇదే నా ఊరికి నేను తిరిగి ఇవ్వాలనుకునే విధానం," అని ఆయన అన్నారు.

పరుగు వెనుక ఉన్న లక్ష్యం: డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ: "ఈ పరుగు సమాజానికి ఉపయోగపడేలా క్యాన్సర్ అవగాహన పెంచడం, వ్యాయామాన్ని నిరోధక చర్యగా ప్రోత్సహించడం, బడుగు ప్రజలకు ఉచితంగా ఇంటివద్దే క్యాన్సర్ స్క్రీనింగ్ అందించడం లక్ష్యంగా పెట్టుకుంది."

## చిన్నారుల సందడి !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వినాయక నిమజ్జనం ఉత్సాహంలోచిన్నారుల ఉత్సాహం .ట్యాంక్ బండ్ పై మజ్జనోత్సవం లోచిన్నారులు గుడి సహశ్రిత,గుడి శరణ్యలు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ లో గణపతి లడ్డూ రూ 3.5 లక్షలు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం గణపతి లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో స్వామి వారి లడ్డూను రూ 3.5 లక్షలకు తోరణాల సంజయ్ కుమార్ గుప్తా సొంతం చేసుకున్నారని నిర్వాహకులు బి కే శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి మండపాన్ని ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. ఈ రోజు జరిగిన వేలం పాట లో గణపతి లడ్డూ రూ 3.5 లక్షల ధర పలకటం విశేషమన్నారు.

# పుస్తకావిష్కరణ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీశివాంతక సంగ్రామం గ్రంథావిష్కరణ సభ త్యాగారయగానసభలో జరిగింది. జన్నాభట్ల నరసింహ ప్రసాద్ రచయిత కుమారుడు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కార్యక్రమంలో ముదిగొండ శివప్రసాద్, త్రోవగుంట వేంకట సుబ్రహ్మణ్యం, అక్కిరాజు సుందర రామకృష్ణ,లక్ష్మీకామేశ్వరి, జోషి, గానవి పాల్గొన్నారు. ఆచార్య శిప్రముని పీఠం కార్యక్రమాన్ని నిర్వహించింది.

## అదృష్టం !!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ బడా గణేషుడిని దర్శించుకున్నారు, కవయిత్రి,సమాజసేవక ురాలు,గాయని డా.మల్కాని విజయలక్ష్మి, పి.విజయలక్ష్మి, ,శ్రీలతలు. బడా గణేషుణున్ని చూడటం తమ అదృష్టమన్నారు.

## బీజేపీ నాయకుడు రవిప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలకు స్వాగతం వేదిక



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వినాయక చవితి నవరాత్రులలో భాగంగా చివరి రోజైన మైలార్ గడ్డ చౌరస్తాలో బీజేపీ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలకు స్వాగతం పలుకుటుగాను స్వాగత వేదికను బౌద్ధనగర్ బీజేపీ అధ్యక్షులు పి. సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. గత 40 సంవత్సరాలుగా ఈ యొక్క వేదిక నుండి స్వాగతం పలకటం జరుగుతుంది. ఈ సారి పహల్గామ్‌లో జరిగిన మారణకాండలో అమరులైన వారిని స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం ఆపరేషన్ సింధూర్ పేరిట ఈ యొక్క వేదికకు నాయకరణం చేసి వారికి నివాళులర్పించి స్వాగతం పలకడం జరుగుతుంది. ఈ వేదికపైకి కేంద్ర మంత్రలుఉ కిషన్ రెడ్డి గారు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు విచ్చేయుచున్నారు. ఈ వేదిక ద్వారా వినాయకుడు స్వాగతం పలుకుతారు. కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, దత్తు, అజయ్, జగదీష్ గౌడ్, అశోక్ విద్య బట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గణనాధులను దర్శించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సునీత రాము యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ గణేష్ మండపా లను శుక్రవారం సాయంత్రం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని మతసామరస్యతకు ప్రతీకగా శాంతియుత వాతావరణంలో జరు పుకోవాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కార్పొరే టర్ మేకల సునీత రాముయాదవ్ సూచించారు.ఆ గణనాథుని ఆశీస్సులు పొందుతూ, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు అంద రూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, మేకల రాముయాదవ్, చిన్న



యాదవ్, సంప త్ యాదవ్, హేమంత్ పటేల్, మల్లేష్ యాద వ్,వాసు తదితరులు పాల్గొన్నారు

## ఇంజనీర్స్ కాలనీ గణనాధుడికి యు 5 ఎ సి.ఈ.ఓ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఇంజనీర్స్ కాలనీ ఫేస్ –2 గణేష్ ఉత్సవ కమిటి వారి 15వ నవరాత్రి వేడుకలలో భాగంగా శుక్రవారం అన్నదానం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలుగా నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటి సభ్యులను ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న యు 5 ఎ సి.ఈ.ఓ శ్రీనివాస్ కమిటి సభ్యులను అభినందిస్తు సత్కరించారు. వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అతిధులు, భక్తులకు ఇంజనీర్స్ కాలనీ ఫేస్ –2 వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు గంగాదేవి జోగయ్య, గంగాదేవి సత్య, సాయికుమార్, భార్గవి, గడ్డం సద్గుణ బాబు నాయుడు, వింధ్య, రాణి, ఆదిత్య నివిన్, ఐశ్వర్యనివిన్ తదిత రులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి పిట్టల నాగరాజు పరామర్శ, ఆర్ధిక సహాయం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు శుక్రవారం పక్షవాతంతో పడుతున్న ఓ నిరుపేదకు రూ 10,000 ఆర్థిక సహాయం చేశారు. వినాయక్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ శంకర్ పక్షవా తంతో బాధపడుతున్నాడు. అసలే నిరుపేద అనారోగ్యంతో బాపడుతున్న శంకర్ ధీన స్థితిని గమనించిన నాగరాజు మానవత్వం తో స్పందించారు. వైద్య చికిత్స నిమిత్తం బాధితునికి పది వేల రూపాయలు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ....బాధితుడి కుటుంబానికి తాను అండ గా ఉంటానన్నారు. ధైర్యంగా ఉండాలని, మీ సమస్యను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకుని వెళతానని చెప్పారు. ఆయన సహాయంతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని, త ద్వారా మెరుగైన వైద్య చికిత్స పొందే అవకా శం ఉందని



బాధితుడికి ధైర్యం నింపి భరోసా నిచ్చారు. తనకు సహాయం చేసినందుకు ఈ సందర్భంగా బాధితుడు శంకర్, నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేలం పాటలో గణపతి లడ్డూ దక్కించుకున్న బుద్ధి నర్సింగ్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండ పం వద్ద గురువారం రాత్రి గణపతి లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో 10 కిలోల లడ్డూను కాలనీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షుడు బుద్ధి నర్సిం గ్ రావు రూ 37 వేలకు దక్కించుకున్నారు. పార్వతి తనయుడు విఘ్నేశ్వరుడి ఆశీస్సు లు ఉంటే చాలు అన్నింటా మంచే జరుగు తుందన్నారు. వేలం పాటలో గణపతి లడ్డూ తనకు దక్కటం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

## 98వ అవార్డు అందుకున్న బెస్ట్ డ్యాన్స్ టీచర్ ‘రాగరంజని!!’




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాగనాట్యాలయ వ్యవస్థాపకులు భరతనాట్యగురువు రాగరంజని నృత్యంలో బెస్ట్ డ్యాన్స్ టీచర్ అవార్డును(సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం) అందుకున్నారు. రాగరంజని కెరీర్‌లో ఇది తనకు 98వ అవార్డు కావడం విశేషం. శిఖరం ఆర్ట్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఈ అవార్డును ఆమె అందుకున్నారు. 100 అవార్డులను కైవసం చేసుకోవాలనే తన సంకల్పానికి తాను చేరువ అవడం ఆనందంగా ఉందని, త్వరలోనే 100 వ అవార్డును అందుకుని చరిత్ర సృష్టించాలని ఆమె ఆకాంక్షించారు.!! తన డ్రీమ్ త్వరలో నెరవేరాలని దైవాన్ని ప్రార్థించారు. ఈ ఈవెంట్‌లో రాగరంజని తన నాట్యంతో సమ్మోహన పరిచారు.

## “ఏౌరులు బాధ్యతగా ఉండాలి!!”



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నిజమైన లబ్దిదారులకు, ప్రభుత్వంపై బాధ్యతతో ఉండేవారికే ప్రభుత్వ ఫలాలు అందాలని గోపరాజు రవి పేర్కొన్నారు. గురువులు అందించిన విజ్ఞానం మద్యపానం వల్ల బలైపోతుందని , మద్యం అలవాటును మానివేసేలా రెండు తెలుగు రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు , బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి గోపరాజు రవి అభిప్రాయపడ్డారు. గొప్పగా చేసుకుంటున్న ఉపాధ్యాయ దినోత్సవాల స్ఫూర్తిని జీవితంలో పాటించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. మద్యం వ్యాపారం ప్రభుత్వాలకు లాభం తెచ్చిపెడుతుందనేది వాస్తమే ఐనా ప్రజల ఆరోగ్యాలు బలి అయిపోవడం విచారకరమే కదా అని ఆయన వాపోయారు. ఒకవైపు ప్రజల్ని తాగించి మరోవైపు ఆరోగ్యపథకాలతో రాయితీలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని, తాగే అలవాటు ఉన్నవారికి అన్ని ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని గోపరాజు పేర్కొన్నారు. చెడు అలవాట్ల బారిన పడిన వారికి ప్రభుత్వం పథకాలు అందకుంటే ప్రభుత్వానికి ఒక వైపు ఆదాయం మిగటడమే గాక మరో వైపు ప్రజల ఆరోగ్యం బాగుపడే అవకాశం ఉంటుందని,చెడు అలవాట్ల బారిన పడవద్దనే భయం ప్రజలకు ఉండాలని గోపరాజు రవి అన్నారు. ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేసే దళారులను గుర్తించి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని గోపరాజు రవి కోరారు. ప్రభుత్వాలు , మేధావులు ఎన్ని ప్రయిత్నాలు చేసినా మద్యపాన నిషేధం స్వప్నం నిజం కాకపోవడం విషాదమని అన్నారు.

## ముగిసిన వేడుకలు



శిఖర ట్రాన్క్విల్‌లో ఘనంగా భక్తుల కోలాటాలతో నృత్యాలతో గణేష నిమజ్జనం నిర్వహించారు. లడ్డూని వేలం వేసారు.భక్తుడు వెంకటరెడ్డి ఈ లడ్డూని కైవసం చేసుకున్నారు. స్వామి వారి పట్టువస్త్రాలను గజమాలను భక్తుడు సుధాకర్ సొంతం చేసుకున్నారు. గణపతి నవరాత్రుల్లో సత్యనారాయణ వ్రతం, కుంకుమార్చన, గణపతి హోమం జరిపారు.నేటితరానికి మన సంస్కృతి సంప్రదాయలను అందించడం కోసమే ఈ వేడుకల సంసదేశమని కమ్యూనిటీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు ః **ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## సబ్జి మండి గంగపుత్ర సంఘం వినాయక లడ్డు రూ.3 లక్షలకు విక్రయం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సబ్జి మండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక లడ్డూ వేలం ఘనంగా జరిగింది. ఈ వేలంలో లడ్డూ రూ.3,00,000లకు విక్రయమై చరిత్ర సృష్టించింది. పిట్టల సుజన్ లడ్డూను అత్యధిక ధరకు కైవసం చేసుకుని సంఘాన్ని సంతోషపరిచారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుర్రం సత్యనారాయణ, కోశాధికారి చింత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. వేలం అనంతరం లడ్డూను కైవసం చేసుకున్న పిట్టల సుజన్ గారిని ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం విశేషంగా జరిగే ఈ లడ్డూ వేలం ఈసారి మరింత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. గంగపుత్ర సంఘం సభ్యులు, గణేష్ భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఘనోత్సవానికి సాక్ష్యమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు సమాజ సేవా కార్యక్రమాలకు వినియోగించే నిధుల సమీకరణలో భాగంగా ఇలాంటి లడ్డూ వేలాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసారి సబ్జి మండి లడ్డూ రూ.3 లక్షలకు పలకడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# ఘనంగా వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం

## ఒక లక్ష 81 వేలు పలికిన లడ్డు ధర...51 వేలు పలికిన గల్లా పెట్టే ధర



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద నిమజ్జన కార్యక్రమం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గిన్ని ప్రవీణ్ సాగర్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వినాయక మండపం వద్ద లడ్డు వేలం పాటలో పలువురు పాల్గొనగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు కల్లేపల్లి లక్ష్మణ్ ఒక లక్ష 81 వేల రూపాయలకు లడ్డూను వేలంపాడి దక్కించుకున్నారు. అలాగే గల్లపెట్టిని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సిహెచ్ హనుమంతరావు 51 వేల రూపాయలకు పాడుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుని ఊరేగింపు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. స్థానిక మహిళలు కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటేశ్వర నగర్ నుండి బయలుదేరిన గణనాధుడు ఆల్విన్ కాలనీ మీదుగా కూకట్ పల్లి ఐడియల్ చెరువులో నిమజ్జనం చేశారు.



# శకుంతల రెసిడెన్సీలో గణనాథుడి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న నాగబ్రహ్మాచారి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః శకుతల రెసిడెన్సీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నవరాత్రులు ప్రత్యేక పూజలందుకున్న స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో సామాజిక కార్యకర్త నాగ బ్రహ్మాచారి 24 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు వారిని సత్కరించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# మాదర్ లాంప్‌లో మానసిక వికలాంగులకు అన్నదానం



వనస్థలిపురం, మేజం న్యూస్ః వైదేహి నగర్ రెబిలియన్స్ మణి కంఠ యూత్ అసోసి యేషన్ వారి సహ కారంతో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ వనస్థలిపురంలోని మదర్ లాంప్ అనాదాశ్రమంలో అన్నదానం చేశారు. సమాజిక సేవా కార్య క్రమాలలో భాగంగా ప్రతి ఒక్కరు తమకు తోచినంతలో అనాధలు, పేదలకు సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్బంగా చేపూరి శంకర్ ఆకాంక్షించారు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వైదేహినగర్ రెబిలియన్స్ మణికంఠ యూత్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవా దాలుతెలిపారు. కార్యక్రమంలో కళ్యాణ్, వినయ్, సాంబయ్య, యాదయ్య, మదర్ లాంప్ ఇన్‌చార్జ్ మమత తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి మెడికవర్ హాస్పిటల్స్ అత్యవసర వైద్య సేవలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వినాయక నిమర్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే చికిత్స అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చాయి. ఈ సేవలలో నిపుణులైన వైద్యులు, నర్సులు, అంబులెన్స్‌లతో పాటు ఆర్బిఎస్,బీపీ చెక్అప్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. అదనంగా, భక్తులకు తాగునీరు అందించేందుకు వాటర్ బాటిల్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మార్కెటింగ్ హెడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,"ప్రజల ఆరోగ్య భద్రత మా మొదటి ప్రాధాన్యం. నిమర్జనానికి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా మా వైద్య బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా భక్తులకు తక్షణ సేవలు అందించగలగడం మా ఆనందంగా భావిస్తున్నామని తెలిపారు.




# భారత్ ఐకాన్ అవార్డులు ప్రదానం...!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : భారత్ ఐకాన్ అవార్డులు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను శిఖరం ఆర్ట్స్ ప్రదానం చేసింది. శిఖరం ఆర్ట్స్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ మాజీ రాష్ట్రపతి జయంతి త్యాగరాయగానసభలో వేడుకగా జరిగింది. విద్యావేత్త టీవీఆర్ కోటిరెడ్డి(టీవీఆర్ విద్యాసంస్థలు), శిఖరం కృష్ణ, ప్రొ. ఈటెల సత్యనారాయణ,కోదాటి అరుణ కవయిత్రి, ,పీవీ కోదాటి అరుణ వావ్ మ్యూజిక్ అధినేత, భరతనాట్యగురువు రాగరంజని(రాగా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ), నటసాయి నాట్యగురువు , అరికెపూడి కృష(అరికపూడి సేవాట్రస్టు) .చక్రపాణి(అసిస్టెంట్ డైరెక్టర్ హార్టీకల్చర్ హెచ్ఎండీఏ), పీవీపీ అంజనీ కుమారి(పీవీపీ, సిఎన్‌సీసీ కోర్టు), దామోదరం నాగేందర్ (రంగస్థలం),లంకలక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి నిర్వహించారు.

# 75 వేల రూపాయలు పలికిన సత్యసాగర్ కాలనీ గణనాదుడి లడ్డూ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్నిగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడి లడ్డూ వేలం పాటలో 75,101/ రూపాయలు పలికింది. లడ్డూను ఆదినారాయణ దక్కించుకోగా, స్వామి వారి పంచెను 20,101/రూపాయలకు శ్యాంప్రసాద్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఇరువురిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శ్యామ్, శివరాజ్, శ్రీనివాస్, రాజేష్, అరుణ్, వెంకట్, శ్రీ కాంత్‌రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న సామూహిక గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం – నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జంట నగరంలో సామూహిక గణేష్ విగ్రహాల నిమజ్జనం శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో,ఏలాంటి అవాంఛనీయమైన సంఘనలు చోటుచేసుకోకుండా కొనసాగుతుందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తలెఇపారు. శనివారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిమజ్జన ప్రక్రియలో పురోగతిని,పోలీసులు తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం మధ్యాహ్నం 1.05గంటలకు,బాలాపూర్ గణపతి నిమజ్జనం సాయంత్రం 6.11 గంటలకు పూర్తి అయ్యిందని,ఇప్పటివరకు 650కిపైగా విగ్రహాలను నిమజ్జనం పూర్తి అయిందన్నారు. నగరంలో ఇంకా 4,500 వరకు విగ్రహాల నిమజ్జనం పూర్తి కావల్సి ఉందని,ఏరియల్ సర్వేద్వారా రోడ్లమీదనున్న విగ్రహాలనుకూడ గుర్తించి,వాటిని త్వరగా నిమజ్జనానికి తరలించేందుకు పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈసారి విగ్రహాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరిచామని,గణేష్ విగ్రహాలను జియో–ట్యాగింగ్ చేశామని,దీనివల్ల ప్రక్రియ ఎంతో సులభమైందని,టిఎస్ కాప్ యాప్‌లో గణపతి నిమజ్జనంకోసం ప్రత్యేక ఆప్షన్‌నుకూడ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ విధానంవల్ల స్థానిక ఇన్‌స్పెక్టర్ స్థాయిలో కూడా తమ పరిధిలోని విగ్రహాల కదలికలను ట్రాక్ చేయగలుగుతున్నామని, మండపాల నిర్వాహకులు ఇచ్చిన సమాచారం మేరకు, డి.జె.,బ్యాండ్‌వంటివి లేకుండా చూసి వాహనాలను అనుమతిస్తున్నామని, విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి తీసుకున్న చర్యలవల్ల 10శాతం సి.సి.టి.వి. కెమెరాల కనెక్షన్లు తెగిపోయావని,వీటిలో 3శాతం వరకు నిమజ్జనంకోసం రిపేర్ చేయగలిగినట్లు ఆయన చెప్పారు. నిఘా



కోసం 9 డ్రోన్లు,35 హై–రైజ్ కమెరాలను ఉపయోగిస్తున్నామని, నిమజ్జనం వేగవంతం చేయడానికి పుష్పింగ్ పార్టీలనుకూడా ఏర్పాటు చేసినట్లు, హుస్సేన్‌సాగర్‌వద్ద 40 క్రేన్‌లు నిమజ్జనంకోసం అందుబాటులో ఉన్నాయన్నారు. బల్దియా,ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనం ప్రక్రియను పూర్తి చేస్తున్నామని, పోలీసుల సూచనలను మండప నిర్వాహకులుకూడ తమ పోలీసులతో ఎంతో సహకరించి,తమ సూచనలనుకూడా పాటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 8.00 గంటలలోపు విగ్రహాల నిమజ్జనాలు పూర్తి అవుతాయని,,రేపు అవసరాన్ని బట్టి ట్రాఫిక్‌ను సడలింపు ఉంటుండన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐసిసిసి డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి, ఐ.టి.సెల్ డి.సి.పి. పుష్పాతోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని గణనాథులను సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

## కార్పోరేటర్‌ను సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ గాయత్రి భవన్, గాయత్రినగర్ వూ స్కూల్, ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్, మారుతీనగర్ కాలనీలలో నెలకొల్పిన గణనాథులను కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంద ర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, హరిహరపురం కాలనీ శంకరయ్యగౌడ్, బృందావన్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, బిజెపి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ లలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గణనాథులను దర్శించుకున్నారు.ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధిలోని సిబిఆర్ ఎస్టేట్, కెఎస్ఆర్ ఎన్క్లేవ్ , ఫ్రెండ్స్ కాలనీ ,విద్యా నగర్, భవాని పురం, శంకర్ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్ గార్ల తో కలిసి,మియాపూర్ డివిజన్ పరిధిలోని దత్త సాయి నగర్,ప్రగతి ఎన్క్లేవ్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ స్కేప్ అపార్ట్మెంట్ , అపర్ణ జినీత్ అపార్ట్మెంట్ ,కృష్ణ కాలనీలలో,కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ %ూ% బ్లాక్ మరియు రాజరాజేశ్వరి కాలనీలలో,హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని భాను టౌన్ షిప్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులతో కలిసి లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన



కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో గణేశుని నవరాత్రి ఉత్సవాలు



కొంపల్లి మేజర్ న్యూస్ : బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ నూతనంగా ఏర్పడిన పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంఘం గణేష్ ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో శనివారం గణేశుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహిచి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాట అత్యంత ఉతకంఠంతో హోరహోరిగా నువ్వా నేనా, నీకా నాకా అన్న రేంజ్ లో పోటా పోటీగా జరిగింది. ఈ వేలం పాటలో వెంకటేష్ ముదిరాజ్ రూ. 44,501 కు లడ్డును కైవసం చేసుకున్నారు. అలాగే కలషం వేలం పాటలో రూ. 17,01కు ప్రవీణ్ ముదిరాజ్ కైవసం చేసుకున్నారు. అనంతరం భాజా భజ%శీ%త్రీలతో, ఆట పాటలతో కారతాల ధ్వనులతో నృత్యం చేస్తూ బౌరంపేట చెరువులో గణనాధుని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో అధ్యక్షులు విట్టలముదిరాజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన సంఘ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# లడ్డును సొంతం చేసుకున్న ముస్లీం యువకుడు

## గంగా జమునా తహజీబ్‌కు నిజమైన నిర్వచనం బోరబండ – కాసుల మహేష్ గౌడ్

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బోరబండ డివిజన్ రాజ్‌నగర్‌లో కింగ్స్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో ఎన్ఆర్ఆర్ పురం సైట్ 1 కు చెందిన ముస్లీం యువకుడు సయ్యద్ హమాన్ (హమ్ము ) 55 వెయిలకు లడ్డును సొంతం చేసుకొని నేటి యవతకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా హమాన్ మాట్లాడుతూ కులమతాలు అనేవి తమతమ ఆచరణ అనుసారం తమ జీవితాన్ని ముందుకు సాగడానికి తప్ప గొడవలు సృష్టించుకోవడానికి కాదు. పండుగలు ఏవైనా కులమతీలకతీతంగా అందరం కలిసి సంబురాలు చేసుకొను సాంప్రదాయాన్ని మన చిన్నతంలో చూసాము. ఆ దిశగా అందరూ కృషి చేయాలని హమాన్ యువతను విజ్ఞప్తి చేశారు. కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల మహేష్ గౌడ్ మాట్లాడుతూ నగర్ మాజి డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ చూసిన కళ నెరవేరినట్టు కనిపిస్తుంది. ఆయన ఎప్పుడు చెప్పిన విధంగా గంగా జమునా తహజీబ్‌కు బోరబండ డివిజన్ నిర్వచనగా నిలువడం మా అందరికి సంతోషాన్ని



కలిగిస్తుందని తెలపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు యాదగిరి, సాయి సింగ్, శుభం, చేతన్, హరీష్ రెడ్డి, అభిషేక్, రాహుల్, సతీష్ , విజయలక్ష్మి, ఉమ, పింకి తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః వినాయకుడి దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) ఈటల రాజేందర్ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని చెన్నాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన లంబోదరుడిని ఆయన శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ఒబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, మాజీ వార్డు సభ్యులు సత్యనారయణ యాదవ్, మాజీ కార్పోరేటర్ లావణ్యసతీష్‌గౌడ్, ఈస్ట్, వెస్ట్ అధ్యక్షులు కమల్, జోగారవు, పుణ్యరాజు, రంగుల శంకర్, వెపుల సన్ని, యాదగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కాశీనాథ్ యాదవ్ లు మౌలాలి డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హాజరైన వారిని నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు

**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# సీతాఫల్‌మండి శివాజీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ శివాజీ విగ్రహం దగ్గర మిత్రసేన మేకల హర్ష కిరణ్, రత్నాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధులకు వీడ్కోలు వేదిక వద్ద కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి విచ్చేసి గణపతి భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కనకట్ల హరి, కన్నాభిరామ్, రాజు సాగర్, హనుమంతు ముదిరాజ్, ప్రముఖ సంఘ సేవకుడు ఎంవివి సత్యనారాయణ, రాజేశ్వరరావు, ఏఆర్ శ్రీధర్ రావు, నాగరాణి, యాదమ్మ, మమత, దేవుడు కుమార్, వనమాల శ్రీనివాస్, రవీందర్, ప్రతాప్ కుమార్, రాజేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు. కళాకారులు కోలాటాలతో, ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు.

# భక్తులకు అన్న ప్రసాద వితరణ





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పెద్ద చెరువులో నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న నిమజ్జనం మహోత్సవ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో పెద్ద చెరువు ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, సీఐ జలంధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల రిటన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామేశ్వర్, శేఖర్, కాశప్ప, యూత్ శేఖర్, సంతోష్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, కవితా రెడ్డి, శ్రీధర్ గౌడ్, సాయిరాం గౌడ్, జయతేజ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# వేల మంది భక్తులకు అన్న ప్రసాదం



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. వినాయక నిమజ్జనం ఉత్సవంలో భాగంగా ఎర్రగడ్డ వాసవి సేవా సమితి ఆద్వర్యంలో ఉదయం మధ్యాహ్నం 10 వెయిలకు పైగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ మేరకు గోకుల్ థీయోటర్ దగ్గరలో ప్రసాద వితరణ శిబిరం ఏర్పాటు చేసిన సమితి కమిటీ సభ్యులు ఉదయం టిఫిన్స్‌తో పాటు సీట్లు, మధ్యాహ్నం దద్దోజనం, సాంబర్ రైస్ పంపిణీ చేసి నిమజ్జన వేడుక తిలకించడానికి వచ్చిన ప్రజలకు ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు ఉన్నంతలో సేవచేయాలన్న తలంపుతో 15 సంవత్సరాల క్రితం వాసవి సేవా సంఘం ఏర్పాటు చేసి ఆనాటి నుండి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. పర్యావరణ పరిరక్షణకు సహకారం అందించాలన్న ఆలోచనతో కోవిడ్‌కి ముందు వరకు ఉచితంగా మట్టి గణపతి విగ్రాహలను పంపిణి చేయడం అలాగే ప్రతీ సంవత్సరం అన్నప్రసాదం పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుందిగళ్ళ శేఖర్ గుప్త, ఎం.సంతోష్ గుప్త, సాయి కుమార్, రమేష్ గుప్త, శ్రీనివాస్ గుప్త, శ్రీధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# లంబోదరుడికి నిమ్మల రామకృష్ణ గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



మియాపూర్,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఓల్డ్ హాఫీజ్ పెట్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శనివారం నిమ్మల రామకృష్ణ గౌడ్ కుటుంబ సమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ హాఫీజ్ పెట్ లో భక్తులు,కాలనీ వాసులు పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించారు.

# రహ్మత్‌నగర్ గణేష్ ఉత్సవ సమితి లడ్డు 3 లక్షలు

## స్వామి వారి ప్రసాదం దక్కడం ఆనందంగా ఉంది : సురేష్ ముదిరాజ్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. రహ్మత్‌నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో కొలువు దీరిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన లడ్డు వేలంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు సురేష్ ముదిరాజ్ 3 లక్షల 116 రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ మేరకు నిర్వాహక కమిటీ అధ్యక్షులు బండపల్లి భవాని శంకర్ శాలువాతో సత్కరించి డప్పువాహిద్దాల మద్య సురేష్‌కు లడ్డును అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న ఇక్కడి స్వామి వారి లడ్డు దక్కించుకున్న వారికి కష్టాలు దూరమై సుఖసంతోషాలతో ఉంటారని ఎంతో కాలంగా లడ్డు సొంతం చేసుకున్న వారిని చూస్తే అర్ధమవుతుందని పేర్కొంటు ఈ సంవత్సరం మా కుటుంబానికి అదృష్టం దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రవీందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని దర్శించుకు న్నారు. శ్రీవారిని ఉదయం ప్రత్యేకంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. కుటుంబంతో కలిసి తిరుమల వెళ్లిన ఆయన.. శ్రీవారిని తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లుగా వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వరుణుడు శాంతించేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఇలాంటి ఎన్నో సంక్షోభాలను చూసిందని వెల్లడించారు. త్వరలోనే మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రగతిని చూశామని, రానున్న రోజుల్లో భారాసను అధికారంలోకి తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధినేత కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో కార్యకర్తలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలో భాగంగా జరుగుతున్నట్లుగా అభిప్రాయపడ్డారు.

# వేలు,లక్షలు దాటి రికార్డు స్థాయిలో కోట్లు పలుకుతున్న గణపతి లడ్డు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గణపతి లడ్డు వేలం పాటలో వేలు దాటి లక్షలు దాటి రికార్డు స్థాయిలో కోట్లు పలుకుతోంది. కాగా బ్యాచుపల్లి, సింహపురి కాలనీలో నిర్వాణ క్రాస్ టౌన్ అపార్ట్‌మెంట్ లో 11 రోజుల వినాయక పూజ అనంతరము అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లడ్డు వెలమ పాట జరిగింది. ఈ లడ్డు వేలం పాటలో నిజాంపేట్ మాజీ వార్డు సభ్యుడు నిజాంపేట్ బండారు రఘు బాబు, సురేష్, పవన్, సాయిలు రూ.2,59,999లతో లడ్డును కైవసం చేసుకున్నారు.



# వినాయక మండపాలను సందర్శించిన ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా సందర్శించారు. శనివారం ఆయన వనస్థలిపురం, చైతన్యపురి, ముసరాంబాగ్, అన్నారం, మర్పల్లి లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆనంద్ బాగ్ లో గజానన ఫ్రెండ్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజ్ కుమార్,సాయి వంశీ, మోహన్ కుమార్, నితి న్, ప్రవీణ్ సింగ్,తేజ, వైభవ్, కాంగ్రెస్ నాయ కులు కన్నా, రాందాస్ సంతోష్ ముదిరాజ్, పోతుల వినోద్ యాదవ్,వెంకటేష్, రఘు యాదవ్, సందీప్ గౌడ్,అమర్,శింబు, తదితరులు పాల్గొన్నారు–**మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి మహొత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సిపిఆర్ కాలనీలో గల గణేష్ టవర్స్ లో, కత్బుల్లాపూర్ గ్రామంలోని జై భీమ్ యూత్ అసోసియేషన్ వారు ఆధ్వర్యంలో గణపతి మహొత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ టవర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయ్ గుప్తా, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్యాల చందర్, సుక్కమ్మ, అభిలాష్ గౌడ్, సంక్షేమ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిప్టో పెట్టుబడులపై పన్ను నిబంధనలు తప్పనిసరిగా తెలుసుకోవాలి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : 2025–26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆదాయపు పన్ను రిటర్న్లలో క్రిప్టో ఆస్తులను తప్పనిసరిగా వెల్లడించాలని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది. క్రిప్టో ఎక్స్ఛేంజీలు, వ్యక్తులు సంబంధిత సమాచారాన్ని ఖచ్చితంగా అందించాల్సి ఉంటుందని, దాచిపెట్టే వారు పెద్ద ప్రమాదంలో పడతారని హెచ్చరించింది. ప్రస్తుతం 1 శాతం టీడీఎస్ వసూలు చేస్తున్నా, దీన్ని 0.1 శాతానికి తగ్గించాలని క్రిప్టో పరిశ్రమ ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇది ఎదుగుతున్న భారత క్రిప్టో ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భారతదేశంలో ఉన్న కఠిన పన్ను విధానాల కారణంగా సుమారు 90 శాతం క్రిప్టో పెట్టుబడిదారులు విదేశాలకు మారినట్లు చెబుతున్నారు. రానున్న కాలంలో పన్ను సంస్కరణలు, నష్టాల భర్తీ సౌకర్యం, టీడీఎస్ తగ్గింపు వంటి మార్పులు వచ్చే అవకాశముందని పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక పరిణామాల్లో భారత్ డిజిటల్ ఫైనాన్స్లో కీలక పాత్ర పోషించే స్థాయిలో ఉందని, బాధ్యతాయుతమైన మరియు ప్రోత్సాహకర వాతావరణం కల్పిస్తే ఈ విభాగం మరింత అభివృద్ధి చెందుతుందని జియోటస్ సీఈఓ విక్రమ్ సుబ్బురాజ్ పేర్కొన్నారు.

# నిమజ్జన వేడుకల్లో వాటర్ బాటిల్స్ పంచిన బిజెపి నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గణేష్ నిమజ్జన వేడుకలను తిలకించేందుకు ట్యాంక్ బండ్ వైపు వెళుతున్న భక్తులకు హిమాయత్ నగర్ బిజెపి నాయకులు కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో మంచినీళ్ల బాటిల్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇతర బిజెపి ముఖ్య నాయకులతో కలిసి భక్తులకు అందజేశారు. శ్రీధర్ ఆధ్వర్యంలో దాదాపు 12 వేల వాటర్ బాటిల్స్ పంపిణీ పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంత చతుర్దశి రోజున జరిగిన సామూహిక గణేష్ నిమజ్జనం తిలకించేందుకు వెళ్తున్న భక్తులకు దారి పొడవున పలు స్వచ్ఛంద సంస్థలు సైతం అన్నప్రసాదాలు, త్రాగునీరు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ. ప్రసాద్, నర్సింఘ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు మాధవి, శ్రీనివాస్, అర్జున్ సింగ్, సీతారాం, కార్తిక్, కేశబోయిన కవిత, రమేష్, భారత, యాదగిరి, సందీప్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు స్వాగతం పలికిన వనస్థలిపురం ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు

● గణనాథులకు పుష్పాభిషేకం – భక్తులకు మహా ప్రసాద వితరణ ● ఉత్సవ నిర్వాహకులకు శాలువాలతో సత్కారం

● స్వాగత వేదికపై ఆకట్టుకున్న సంగీత కచేరి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో గణేష్ టెంపుల్ చౌరస్తా వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నిమజ్జనానికి తరలివెళ్తున్న ఘనానాథులకు స్వాగతం పలుకుతూ గణనాథులకు పుష్పాభిషేకం చేశారు. ఉత్సవ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతు శాలువాలతో సత్కరించారు. అనంతరం గణనాథులను దర్శించుకోవడానికి గణేష్ టెంపుల్ చౌరస్తాకు విశేషంగా విచ్చేసిన భక్తులకు మహా ప్రసాద కిట్లను పంపిణీ చేశారు. ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, వనస్థలిపురం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు తడకమళ్ల విజయ్‌కుమార్‌లు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు తడకమళ్ల విజయ్‌కుమార్,, నంబూరి శ్రీనివాస్, భాస్కర్, సాయిమోహన్, శ్రీ రంగం శ్రీనివాస్, ఆలేటి రవికుమార్, వేముల జయరాములు తదితరులు



పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆర్య వైశ్య రాజకీయ మహాసభ నాయకులు చింతల రవికుమార్‌ను సత్కరించి ప్రసాద కిట్టును అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సంగీత కచేరి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# అపోలో హాస్పిటల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

### ఘనంగా వినాయక నిమజ్జనం



హైదరాబాద్, సెప్టెంబర్ 2025: గణపతి బప్పా మోరియా నినాదాల నడుమ అత్యంత వైభవంగా జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన ఎనిమిది అడుగుల గణేషుడి విగ్రహాన్ని ఈరోజు నిమజ్జనం చేశారు. పూలతో అలంకరించిన వాహనంలో విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. గత పదకొండు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి రోజు అన్నదానం చేశారు. ఈ నిమజ్జన ఉత్సవంలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.





## గణపతి లడ్డూను రూ 2,57,777 లకు దక్కించుకున్న జలంధర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జైన్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో సఫిల్ గూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వినాయక మండపంలో శనివారం లడ్డూ వేలం వేయగా, ఎల్ కే హాస్పిటల్ ఎండి జలంధర్ రెడ్డి రూ 2,57,777 లకు లడ్డూను దక్కించుకున్నారు.

## అక్టోబర్ 12న ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ 2025, 8వ ఎడిషన్ టి–షర్ట్ %డ% మెడల్‌ను నటి ఐశ్వర్యా రాజేశ్, నటుడు అలీ ఆవిష్కరించారు. ఈ పరుగు అక్టోబర్ 12న గచ్చిబౌలిలో ఫిజికల్ %డ% వర్చువల్ మోడ్‌లో జరగనుంది. "నెగిటివిటీతో నిండిన ప్రపంచంలో బ్రతకడం క్యాన్సర్ కంటే కష్టం," అని ఐశ్వర్యా రాజేశ్ అన్నారు. "డాక్టర్లు జీవితం ఇస్తారు. నా ఊరు రాజమండ్రిలో కూడా రన్ జరగాలని కోరుకుంటున్నాను," అని అలీ అన్నారు. డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ, "క్యాన్సర్ అవగాహన పెంపు, ఉచిత స్క్రీనింగ్, వ్యాయామం ప్రోత్సాహం ఈ పరుగు లక్ష్యం" అన్నారు. 30%–%40 వేల మంది, అందులో 10 వేలమంది నవోదయ విద్యార్థులు పాల్గొననున్నారనీ నిర్వాహకులు పేర్కొన్నారు. 2కె, 5కె, 10కె విభాగాల కేటగిరీలలు ఉంటాయని, పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

# కింగ్స్ టీమ్ 9వ వార్షికోత్సవ వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కింగ్స్ టీమ్ 9వ వార్షికోత్సవ గణపతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నిర్వాహకుడిగా సాయి సింగ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా హరిణి(పింకీ), విజయలక్ష్మి, ఉమా కసుల, లావణ్య, రేఖా, పవిత్ర, సుధారాణి, ఉమా, లత, సంధ్యారాణి, శ్రీదేవి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ చేసిన ముస్లిం సోదరులు



హయత్ నగర్, మేజర్‌న్యూస్ః హయత్ నగర్‌లో వినాయక ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా హయత్ నగర్ డివిజన్ బ్లడ్ బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం హరిత షరీఫ్, రోషిని షఫీల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, జంగా రెడ్డి, జనరల్ సెక్రటరీ గాలయ్య గౌడ్, ట్రెసరర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, జిల్లా కో కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, నాయకులు నరేష్, నవీన్ యాదవ్, మండలి చిన్నాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.